దివ్య , కిషోర్ గురించి టెన్షన్ పడుతోంది. అసలే వాడో egoist, ఆ పైన మొహం మీద సమాధానం చెబుతాడు.

ఏమవుతుందోనని భయం భయంగా ఎదురు చూస్తోంది. నిన్ననే సడన్ గా ఇంట్లో పెళ్లి చూపులు ఏర్పాటు చేశారు. తీరా పెళ్లి చూపులు పూర్తి అవుతుండగానే కిషోర్ విషయం ఇంట్లో చెప్పింది. అయినా సరే ఇంట్లో మాత్రం అక్కడి సంబంధం ఒకే చెప్పేసారు. ఈ విషయం పైనే ఇప్పుడు ఇల్లు ఇల్లంతా గోల.

కిషోర్ ఇప్పుడు నాన్నను కలవడానికి వస్తున్నాడు. కిషోర్ బైక్ ఇంటికి దగ్గర్లో ఉండగానే దివ్య నుండి కాల్ వచ్చింది. బైక్ ఆప్ ఫోన్ ఎత్తాడు కిషోర్.

" వచ్చావా"

" ఇంటి బయటే ఉన్నా. డాడీ ఉన్నారుగా"

"హా. నిన్నటినుంచి నాతో అస్సలు మాట్లాడటం లేదు. పొద్దున్నే మమ్మీ ని తిట్టారు, భయం గా ఉంది రా"

" ఎహే. ఫోన్ పెట్టెయ్. అంత scene ఏం లేదు. నేను మాట్లాడతా అని చెప్పాగా "
ఫోన్ పెట్టేసాడు. 4 ఇయర్స్ లవ్ స్టోరీ. ఇవాళ తేలిపోతుంది. ఏమవుతుందా అని దివ్య కి మాములు టెన్షన్ గా లేదు.

పావుగంటలో కిషోర్ దివ్య ఇంటికి వచ్చేసాడు. తాను చెప్పినట్టే కాస్త ట్రిమ్ గా రెడీ అయ్యి మరీ. చెల్లెలు విద్య అప్డేట్స్ ఇవ్వడానికి రెడి గా ఉంది. దివ్య బెడ్ రూమ్ లో దేవుడి ఫోటోకి, మహేష్ బాబు ఫోటో కి కలిపి దండం పెట్టుకుంటోంది. విద్య కి ఆ టెన్షన్ చూసి కాస్త బాధ, కాస్త నవ్వు వస్తోంది.
బెల్ కొట్టగానే అమ్మ సుజాత తలుపు తీసింది. వార్ రూమ్ సిద్ధం అయింది. దివ్య డాడీ రమేష్ కుమార్,అమ్మ సుజాత , కిషోర్ ముగ్గురు కూర్చున్నారు." కాఫీ తాగుతావా" అని అడుగుదామని వెనక్కి తగ్గింది సుజాత.

" హ్మ్. So u r kishore"

" Yes i am uncle"

" దివ్య నేను 4 ఇయర్స్ నుండి లవ్ చేసుకుంటున్నాం. అఫ్ ఆ కోర్స్ ఈ మాట నేను ఎప్పుడో చెప్పాలసింది మీకు. బట్ settle అయ్యాక చెప్పడం మంచిదని ఆగాను"

" మీ నాన్న ఏం చేస్తుంటారు?"

" రైల్వే ఎంప్లాయ్ అంకుల్. సీనియర్ ఇంజనీర్ గా చేస్తున్నారు"

" నీ ఇంటి పేరు అనుపల్లి. అంటే మీరు .. లా"

" Fullname కిషోర్ కుమార్ అనుపల్లి. అవును అంకుల్"

" ఏం ఉద్యోగం చేస్తున్నావు"

" మొన్నటిదాకా, Gmrలో జాబ్ చేసాను అంకుల్. ఇప్పుడు సొంతంగా స్టార్ట్ అప్ పెట్టాను. ఇండస్ట్రీలకు కన్సెప్టు డిజైనింగ్ చేసే కంపెనీ. సో, .."

" ఓ GMR లో నీకు ఎంత ఇచ్చేవాళ్ళు.."

" 4 లాక్స్ ప్యాకేజీ"

" గుడ్. ఉద్యోగం ఎందుకు చెయ్యకూడదు. సొంత కంపెనీ రిస్క్ కదా"

?????

" ఏ రిస్క్ వద్దనుకుంటే , ఉద్యోగాలు చేయలేము అంకుల్. మీ జనరేషన్ ఆంతా రిస్క్ చేశారు కాబట్టే కాబట్టే గా , ఇప్పుడు ఇన్ని వందల బిజినెస్ లు కంపెనీలు , ఇంత పెద్ద మార్కెట్ ఉంది , బయట"
దివ్యకి గుండెలు అదిరిపోయాయ్. కళ్ళల్లో నీళ్ళు డ్యామ్ రెడీ అయ్యింది. గుండెలోకి వెళ్లే రక్తం వేడిగా వెళ్తున్న విషయం దివ్యకి తెలుస్తోంది . తల నుదురు కూడా వేడెక్కిపోయింది..

" సచ్చినోడు. అన్నీ చెప్పాక కూడా , aggresive గా మాట్లాడుతున్నాడు " అని బయటికి అనలేక లోపల అనుకుంటోంది.
ఇక రమేష్ కుమార్ ఒరిజినల్ అవతారం ఎత్తాడు.

" బాబూ. నువ్వు నీ background అన్నీ విన్నాను. మీరు చెప్తోంది బాగా ఉంది. కులం విషయంలో మాకు పెద్దగా పట్టింపులు లేవు. బట్ మా అమ్మాయికి ఎప్పటి నుండో అమెరికా
సంబంధం చెయ్యాలని అనుకుంటున్నాము.

లక్కీగా మంచి సంబంధం కుదిరింది. "

నిజానికి రమేష్ బంధువులు అందరూ అమెరికా సంబంధాలు ఇచ్చి పెళ్లిళ్లు చేశారు. తన కూతురుకి కూడా మంచి విదేశీ సంబంధం ఇచ్చి చేసి సెటిల్ చేద్దాం అని కోరిక.

" అదెలా అవుతుంది అంకుల్. తనకు నచ్చాలి కదా."

" పెళ్లయ్యే దాకా ఎవరైనా లక్ష ప్రామిస్ లు చేసుకుంటారు. కానీ, జీవితాంతం అవి నిలబెట్టుకోలేము. ప్రతీ మాట నిలబెట్టు కోవాల్సిన అవసరం లేదని తెలుసుకోవడమే Maturity. ఇవన్నీ మీకిప్పుడు అర్ధం కావు "

" ఒప్పుకుంటా అంకుల్.  కానీ, నేను ఒక్క మాటే అడుగుతున్నా , నాకన్నా మీరు ఫిక్స్ అయిన అబ్బాయి బెటర్ అని గారంటీ ఏమిటీ?"

" నీకు చెప్పాల్సిన అవసరం నాకు లేదు." ఒక్క సారిగా ఫైర్ అయ్యాడు రమేష్ కుమార్.

ఇల్లు ఇప్పుడు అగ్ని పర్వతంలా రెడీగా ఉంది. ఇంతలో, రమేష్ కుమార్ మళ్ళీ తమాయించుకుని చెప్తున్నాడు.

"అడిగావ్ కాబట్టి చెప్తా విను. అతను ఐ ఐ టి. చదివాడు. అమెరికాలో మైక్రోసాఫ్ట్ లో పని చేస్తున్నాడు. సంవత్సరానికి 80 లక్షల జీతం. settled ఫామిలీ.మన దేశానికీ వస్తే ఎంత పద్ధతిగా ఉంటాడో తెలుసా. నీలా ఆన్సర్స్ చెప్పడు."

కిషోర్ కి ఎక్కడో ఫేస్ బుక్ లో అమెరికా అబ్బాయి పార్టీ లైవ్ వీడియో గుర్తొచ్చింది. (దివ్య పంపింది ఆ లింక్)

"  గ్రీన్ కార్డు కూడా ఉంది. నువ్వేమో ఉన్న ఉద్యోగం వదిలేశావ్. మెకానికల్ ఇంజినీర్ అంటున్నావు. మీ ఫీల్డ్ లో కన్నా మంచి ఫీల్డ్ లో ఉన్నాడు. మంచి గ్రోత్ ఉంది. అంత మంచి సంబంధం ఎందుకు వదులుకోవాలి? "

" కరెక్ట్ అంకుల్. మొత్తం మీద ఎక్కడో ఒకరి దగ్గర పని చేస్తున్నాడు. అంతే కదా."

…………………………………….

మళ్ళీ కాలింది రమేష్ కుమార్ కి. కాబోయే అల్లుడు కోసం యుద్ధం మొదలైయింది.

" ఆ అబ్బాయి 4 ఏళ్లలో కోటి రూపాయలు సంపాదిస్తాడు. నీ విషయానికి వద్దాం , మీ ఫీల్డ్ లో నువ్వు ఎప్పుడు కుదురుకోవాలి. ఎప్పుడు సొంత ఇల్లు కట్టుకోవాలి. మా అమ్మాయికి ఎలాంటి gurantee ఉంటుంది అసలు. నువ్వే చెప్పు"

" చెప్పగలను. 9/11 వచ్చినా, రెసిషన్, వచ్చినా ట్రంప్ వచ్చినా మాకేం ప్రాబ్లెమ్ ఉండదు. ఉద్యోగాల్లోంచి పీకెయ్యరు.
అయినా అదేం పిచ్చి అంకుల్ అందరికీ, అమెరికా అమెరికా అమెరికా,ఎక్కడో ఒక కంపెనీ కింద డాలర్ జీతాలకు పని చేయడానికే కదా ఆడు వెళ్లింది. ఏదో కనీసం రీసెర్చ్ కోసం అన్నా వెళ్తుంటే ఒక లెక్క. దానికేదో అతను గాల్లో ఊడిపడినట్టు అందరూ మాట్లాడతారెందుకు. ఏంటి అక్కడ వాళ్ళ గొప్ప. ?"

" సరే వాడిని కాదని మా అమ్మాయిని నీకిస్తే, అంత కన్నా మంచి లైఫ్ ఉంటుందని guarante ఏంటి. ఒక్క పాయింట్ లో చెప్పు"

" మిరన్నట్టే అందాము. ఒకవేళ వాడికి ఉద్యోగం పోయి, ఏ హోటల్ లో సర్వర్ గా చేస్తూ ఉంటే, ఎవడో వచ్చి get out of my country అని కాల్చేసి పోతాడు అనుకుందాం. అప్పుడు మీది అమ్మాయి పరిస్థితి ఏంటి. ?"

అదొక బాంబ్ పడిన రూమ్ లా ఉంది. బయటికి పోరా అనేంత కోపం వస్తుంది , కానీ రమేష్ కుమార్ నిశ్శబ్దం గా కొంట్రోల్ చేసుకుంటున్నాడు.

" అంకుల్ ! నాకన్నా దివ్యని సంతోషంగా చూసుకుని అర్థం చేసుకునే వాడ్ని ఇచ్చి చేస్తున్నా అంటే. కనీసం వినడానికైనా బాగుండేది. ఏమైంది అందరికీ. మంచి అమ్మాయి కావాలంటే అమెరికాలోనే ఉద్యోగాలు చెయ్యాలా? ఇండియాలో వాళ్ళంతా adjust అవ్వాలా? ఏమంకుల్ మేం అందరం మీ ముందరే కదా పెరిగాం? మేమేం చేసాం తప్పు. సాఫ్ట్వేర్ ఒక్కటేనా ఫీల్డ్. ఫ్లిప్ కార్ట్ డెలివరి బిజినెస్ కాదా, షాపింగ్ మాల్స్ బిజినెస్, సినిమా బిజినెస్, JIO బిజినెస్, వీళ్లంతా కోట్లు సంపాదించలేదా. నా ఫ్రెండ్స్ మీ ఫ్రెండ్స్ పిల్లల్లో సాఫ్ట్వేర్ లో మా లైఫ్ బాగుంది అన్న వాళ్ళని ఎంత మందిని చూపించగలరు. ఒక్కడు ఒక్కడిని చెప్పామనండి."

రమేష్ ఆలోచనలో పడ్డాడు.

" నాది మెకానికల్ ఇంజినీరింగ్ ఏ. కానీ మా అవకాశాలు మాకుంటాయి. మా ఉద్యోగాల్లో చిన్న చిన్న వారు నుండి గవర్నమెంట్ లో  పెద్ద ప్రాజెక్ట్స్ దాకా ఉంటాయి. మా ఫీల్డ్ కూడా మారింది. సరిగ్గా ప్లాన్ చేస్తే 30 ఏళ్ళు బిజినెస్ empire ఎందులో అయినా కట్టుకోవచ్చు. మీకు తెలీదా అంకుల్ మీ ఫ్రెండ్స్ ఎంత మంది హోటల్, బట్టల షాపులు పెట్టి కోట్లు సంపాదించలేదు.??"
"……."
**అంకుల్ ఒడిపోయేవాడికి ఒకటే తలుపు కనబడుతుంది.**

**కానీ, గెలిచేవాడికి, వంద కిటికీలు, skrew drivers కనపడతాయి**

నాలో లోపముందంటే చెప్పండి. మార్చుకుంటా. నాకన్నా లవ్ చేసేవాడిని చూపించండి మారిపోతా. అంతే కానీ రోజుకి 1000, 10000 ఉద్యోగాలు పీకేసే సాఫ్ట్వేర్ వాడికిచ్చి చేస్తా. గొప్పలు చెప్పుకుంటా అంటే మాత్రం. నేను వెనక్కి వెళ్ళను.

**వాడు దివ్యని మిస్ అయితే పెళ్లి సంబంధం మిస్ అవుతుంది**

**కానీ , నాకు దివ్య దూరం అయితే జీవితం పోయినట్టు ఉంటుంది.**

రమేష్ నోట మాట రావడం లేదు. మళ్ళీ నిశబ్దం. కానీ ఈ సారి, చెక్ మేట్ తానే. దివ్య, ఫేస్ లో ఇంకా కన్ఫ్యూషన్ ఏ.

"ఫ్ ! give me some time. మా ఇంట్లో కూడా మాట్లాడి చెప్తా "

దివ్య ఫేస్ ఎర్రగా అయిపొయింది ఏదో గెలిచిన ఫీలింగ్ లో .

ఇక వెళ్ళమని చెప్పి కిషోర్ ని పంపించేసాడు. ఆలోచనలో పడిన రమేష్ , కాబోయే అల్లుడిని దూరం నుండి చూసి ముసి ముసిగా నవ్వుకున్నాడు.

రమేష్ మనసులో ఒకటే ఆలోచన వచ్చింది . పిల్లలు అంటే జీవితం అనుకుంటే కిషోర్ కిచ్చి చెయ్యాలి. పిల్లలు అంటే పెట్టుబడి అనుకున్నప్పుడు నిన్నటి సంబంధం ఒకే చెయ్యాలి.